

సాకె రామమోహనరావు

బస్ స్టాప్‌లో నిలబడ్డాడు మోహన్.

ఆమె ప్రక్కనే వచ్చి నిలబడింది.

అతనిని క్రీగంట చూస్తూ అలవోకగా నవ్వింది. నవ్వినప్పుడు బుగ్గలు సొట్టలు పడ్డాయి.

ముగ్ధుడయ్యాడు మోహన్.

ఆమెని తేరిపార జూశాడు.

చాలా అందంగా వుందామె. మీనాల్లాంటి కనులు సంపెంగ నాసిక . గులాబీల బుగ్గలు.. దొండపండు పెదాలు. . కలువ మొగ్గలాంటి చుబుకం.. నిశ్చలమైన నీటిమీద చిన్నరాయి వేస్తే చెలరేగే చిన్నచిన్న అలలులాంటి నొక్కు నొక్కుల జుత్తు . పాములాంటి జడ— వాటిని మించిన బంగారు దేహచ్ఛాయ .. వీనస్‌లా వుందామె. రోజ్‌కలర్ నైలెక్స్‌శారీ ధరించి, దాని మీద అదే రంగుది రికాట్ బ్లౌజు వేసుకుంది మెడలో ఒంటిపేట గొలుసు, చేతులకు రెండు జతల బంగారు గాజులు వున్నాయి. ఇరవై ఏళ్ళకంటె ఎక్కువ వుండవా జవ్వనికి

మోహన్ ఆమె రూపాన్ని, వేషాన్ని పరిశీలిస్తున్నంతలోనే మరో మారు అందంగా నవ్విందామె

మళ్ళీ ముగ్ధుడయ్యాడతను

'అందమైన ఆడది నవ్విందంటే ఏ మగాడైనా చలించకుండా వుంటాడా! చలించి మాట కలపకుండా వుంటాడా!

కాని —

మోహన్ ఆమెతో మాట్లాడలేకపోయాడు

కారణం . అతనికి ఆడాళ్ళతో మాట్లాడే అలవాటు లేదు

గుటకలు వేస్తూ ఆమెనే తదేకంగా చూస్తూండి పోయాడు.

మళ్ళీ నవ్విందామె.

ఆ చిరునవ్వుని కంటితోనే గ్రోలి—ఆమె అందాలని తేరిపార చూడసాగాడు.

ఇంతలో బస్ వచ్చింది.

ఆమె లేడీస్ గేట్‌లోంచి ఎక్కింది

అతను జంట్స్ వైపునుంచి ఎక్కాడు

మళ్ళీ ఆమెని, ఆమె చిరునవ్వుని తిలకించాలనుకున్నాడతను కానీ మధ్యలో పాసింజర్సు అడ్డు వచ్చారు ఆమె అతనికి కనిపించలేదు

★ ★ ★

మోహన్ కిళ్లి కొట్లో సిగరెట్లు కొనుక్కుంటున్నాడు.

ఆమె రోడ్డుమీద వెళుతూ కనిపించిందతనికి

చిలకాకు పచ్చరంగు పట్టుచీర కట్టుకుంది దాని మీద అదే రంగు పట్టు జాకెట్టు తొడుక్కుంది మెడలో ముత్యాలహారం వేలాడుతోంది చెవులకు ముత్యాల దుద్దులు పెట్టుకుంది రవ్వల గాజులు వేసుకుంది చేతిలో పూలసజ్జ

# జర్మన్ జలాలలో భార లోహాల కాలుష్యం!

పశ్చిమ జర్మనీలో అమ్మేటటువంటి బట్టలుతికే డిటర్జంట్‌లలో అధిక పరిమాణంలో భారమైన ధాతువులు కనుగొనబడ్డాయి

విశిష్ట గురుత్వాకర్షణగల ఆ లోహాలు పరిసరాలకు హాని కలుగజేస్తాయి హిడెల్ బెర్గ్ విశ్వవిద్యాలయంలోని శాస్త్రజ్ఞులు ప్రొఫెసర్ జర్మన్ ముల్లర్ నాయకత్వంలో 31 రకాల బట్టలు ఉతికే పొడులని పరీక్షించినప్పుడు వాటిలో కేడ్మియం, రాగి, జింక్, నికెల్ ఉన్నట్లు కనుగొన్నారు

చిల్లరగా అంగళ్లలో అమ్మే రెండు తక్కువ రకం డిటర్జంట్‌లలో ప్రమాదకరమైన ఈ లోహములు ఎక్కువ మోతాదులో ఉన్నాయి

ప్రొఫెసర్ ముల్లరు శాఖవారు ఈ విషయాన్ని వెంటనే ప్రభుత్వానికి నివేదించారు దీనితో రాజకీయంగా సంచలనం రేగింది

బావ్‌మెంటల్ ప్రదేశానికి సమీపంలోని ఒక పెద్ద మురుగు నీటి ఫారమ్ వద్ద 1981 నుండి బురదని, మడ్డిని ఆ శాఖవారు అధ్యయనం చేస్తున్నారు బావ్‌మెంటల్, వాసులు బట్టలు ఉతికే అలవాట్లను వారు పరిశోధించారు అన్ని వాషింగ్ పౌడర్లు బోరేట్లను కలిగి ఉంటాయి కానీ రసాయక పదార్థమైన ఈ బోరేట్ హానికరమైనది కాదు ఆ పరిశోధనలు ప్రారంభంలో పూర్తిగా హానికరం కాని సమాచారాన్ని వెల్లడించాయి

బావ్‌మెంటల్ బురద నీటిలో పదిశాతం లోహం కనుగొనబడింది అది జీవ శాస్త్రరీత్యా ప్రమాదకరమైనదని తేలింది, ఇందుకు రెండు అవకాశాలు ఉన్నాయి ఈ భారలోహం ఉతికే బట్టల మురికిలోనయినా ఉండాలి లేదా ఉతకడానికి వాడే పొడిలోనుంచి అయినా వెలువడుతుండాలి

విజ్ఞాన శాస్త్రవేత్తలు బావ్‌మెంటల్ గృహాలలో సాధారణంగా అత్యధికంగా అన్నిటికి ఉపయోగించే 19 రకాలు, 12 ప్రత్యేక తరహాల డిటర్జెంట్ వాషింగ్ పౌడర్లని పరిశీలించారు 29 బ్రాండ్‌ల పౌడర్లు భరించగలిగిన విష పదార్థాలు కలిగి ఉన్నాయని కనుగొనబడింది మిగిలిన రెండిటిలో అతి తక్కువ రికార్డుకంటే 500 రెట్లు ఎక్కువ లోహ పదార్థాలు ఉన్నాయి బావ్‌మెంటల్‌లో ఉపయోగించే పౌడర్లలో 20 శాతంలో ఈ రెండు బ్రాండులు ఉన్నాయి

చిల్లర వర్తకుల ప్రతినిధి ఒకరు తాము స్పెయిన్ నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, కొంచం తగ్గించిన ధరలో మాత్రమే జర్మనీలో వాషింగ్ పౌడరు తయారు చేయబడుతున్నదని చెప్పారు

అంటే అదే కనుక నిజమయితే ముడిసరుకులో లోహాన్ని ఉపయోగిస్తూ, తక్కువ ఖర్చుతో కూడిన పద్ధతుల ద్వారా స్పెయిన్ తయారీదారులు సహజ ఫాస్ఫేటు నుంచి అదే పౌడర్లు తయారు చేస్తున్నారని అనుకోవాలి

ఆ లోహాలు అలాగే ఉన్నట్లయితే జర్మన్ జలాలు అనవసరమైన కేడ్మియం కలిగి ఉన్న అనేక వందల కిలోగ్రాముల విష సంబంధమైన భారాన్ని వ్యాపింపచేస్తాయి □

---

వుంది

అతనిని చూడగానే అందంగా నవ్వింది
బుగ్గలు సొట్టలు పడ్డాయి
ముగ్ధుడయ్యాడతను
ఆమె అతనిని దాటిపోయింది
మళ్ళీ వెనక్కు తిరిగి చూసి నవ్వింది
ఆ నవ్వుని కళ్ళతోనే తాగేశాడతను.
మళ్ళీ వెనుదిరిగి చూసి నవ్వింది
మళ్ళీ మళ్ళీ వెనుదిరిగి చూసి నవ్వింది

ఆలా రోడ్డుమలుపు తిరిగేదాకా వెనుదిరిగి చూసి నవ్వుతూనే వుందామె

మోహన్ మెదడులో ఆలోచనలు చోటు చేసుకున్నాయి మనసు ఆమె చుట్టూ పరిభ్రమింపసాగింది

ఎవరో గొప్పింటి అమ్మాయిలా వుంది అందుకే నిన్నోచీర, ఇవ్వాళో చీర కట్టుకుంది నిన్నో గొలుసు, ఇవ్వాళో గొలుసు మార్చింది నిన్న బంగారు గాజులు తొడుక్కుంటే ఇవ్వాళ రవ్వల గాజులు వేసుకుంది నిజంగా ఆమె ఎంత అందంగా వుంది ఆమె నడకముందు హంస దిగదుడుపు మరి మాట ఇంకెంత మధురంగా వుంటుందో! ఆమెని తన దాన్ని చేసుకుంటే ఎలా వుంటుంది? బాగానే వుంటుంది ఆమెకి తనంటే ఇష్టం వుంది కాబట్టే పదే పదే చిరునవ్వుతో తన మక్కువని వ్యక్తపరుస్తోంది తను ఆమెతో మాట కలపాలి ఎలా? తనకసలు ఆడవాళ్ళతో మాట్లాడే ధైర్యం లేదే! ఎలా?

ఆలా 'ఎలా?'' అని ఆ రోజంతా ఆలోచిస్తూనే గడిపేశాడతను

మర్నాడు, ఆ మర్నాడు కూడా ఆమె అతనికి కనిపించింది అతనిని చూసి నవ్వింది మూగగా ఆమె నవ్వుని అందుకున్నాడే కాని బదులుగా నవ్వలేక పోయాడు మాట కలపలేక పోయాడు మదిలో ఏదో భయం భీతి బెరుకు

ఆమె రోజూ అతనికి కనిపిస్తూనే వుంది
చిరునవ్వుతో ఆహ్వానిస్తూనే వుంది
ఓసారి పూర్ణామార్కెట్ దగ్గర
ఇంకోసారి జగదాంబ జంక్షన్ దగ్గర
మరోమారు శ్రీ కన్య థియేటర్ దగ్గర
ఇంకోమారు అప్సరా హోటల్ వద్ద

ఇలా ఆమె అతనికి చాలాసార్లు చాలా ప్రదేశాలలో తారసపడింది చిరునవ్వులు చిందించింది.

కాని—

అతను ధైర్యం చేసి నవ్వలేకపోయాడు బదులుగా మాట కలపలేకపోయాడు

ఆమెతో మాట్లాడాలని, తన ప్రేమని ఆమెముందు వ్యక్తపరచాలని అతడెన్నో సార్లు అనుకున్నాడు ప్రయత్నం చేయబోయాడు కూడ కాని ఏదో అద్వితీయమైన శక్తి అతడిని పట్టి వెనక్కి లాగుతున్నట్టుగా పిరిగ్గా ఆగిపోయేవాడు

ఆమెతో మాట్లాడే ధైర్యంలేక మూగగా ఆమెనే ఆరాధిస్తూ రోజులు గడిపేస్తున్నాడు

రాను రాను అతని దినచర్యలో మార్పు వచ్చింది

ఆమెమీది బెంగతో చిక్కి సగమయ్యాడు
గడ్డం పెంచేశాడు

రోజూ బట్టలుమార్చుకొని ట్రిమ్‌గాతయారయే అతను ఇప్పుడు వారానికో రోజు బట్టలు మారుస్తున్నాడు పదిహేను రోజులకోమారు స్నానం చేస్తున్నాడు

అతని ఎదనిండాపేరు తెలియని ఆ సుందరి రూపమే!

విరక్తిగా అయిపోయాడు!

ఓ రోజు అద్దంలో తన ప్రతిబింబము చూసుకున్నాడు

ఆరోగ్యంగా నవనవలాడుతూ ఉండే అతను టి బి పేషెంటులా అయిపోయాడు తను ఇలా మారిపోయాడంటే కారణం ఆ సుందరే ఇంకొద్ది రోజులు తను ఇలా జాప్యం చేశాడంటే ఇక తనకి పిచ్చెక్కడం ఖాయం

''రోజూ ఆమె నిన్ను చూసి చిరునవ్వుతో ఆహ్వానిస్తున్నా ఆమెతో మాట కలపలేనివాడివి నువ్వేం మగాడివి నాలాంటి పిరికి సన్యాసికి అసలు ప్రేమెందుకు?'' అద్దంలోని ప్రతిబింబం అతనిని హేళన చేసింది

''నో'' గట్టిగా అరిచి అద్దాన్ని ఓ గుద్దు గుద్దాడతను

అది భళ్ళున పగిలి ముక్కలైంది

''లేదు ఈసారి ఆమెతో తప్పకుండా మాట్లాడతాను నా ప్రేమని తెలియజేస్తాను'' కృతనిశ్చయానికి వచ్చాడతను

★ ★ ★

## ఇవేమన పద్యాలు




వ్యాధి కలిగెనేని వైద్యుని చేతను
మందు దినకగాని మానదెందు
చెంత దీపమిడక చీకటి తొలగునా
విశ్వదాభిరామ వినురవేమ

ఆ రోజు ఆమె అతనికి ఒక బస్ స్టాప్‌లో కనిపించింది.

చూడగానే నవ్వింది.

ఈసారి బదులుగా అతను కూడా నవ్వాడు.

ఆమె మళ్ళీ నవ్వింది.

అతను దగ్గరగా వెళ్ళాడు.

''ఏవండీ !'' అన్నాడు.

ఆమె భృకుటి చిత్రంగా ముడివడింది. అతనిని అదోలా చూసింది.

నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మీకు అభ్యంతరం లేకపోతే మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటాను. ఉపోద్ఘాతం లేకుండా డైరెక్ట్‌గా అడిగేశాడతను.

అంతే!

అతని చెంప ఛెళ్ళుమంది.

''యూ బ్రూట్! ఒంటరిగా కనిపించిన ఆడదాని వెంట ప్రేమ గీమ అని వెంటబడతావా! స్కౌండ్రల్'' నిప్పులు చెరిగే కళ్ళతో అని ఆమె అక్కడి నుంచి కోపంగా నిష్క్రమించింది.

మోహన్ నిశ్చేష్టుడయాడు.

చెంప తడుముకుంటూ అయోమయంగా చూస్తుండి పోయాడు.

ఏమిటిది? రోజా ఆమె తనని చూసి నవ్వడమేమిటి? ఈరోజు తన కోరికవెల్లడిస్తే చెంపదెబ్బ కొట్టడమేమిటి?

అర్థం కాలేదతనికి.

''బాధపడకండి మిస్టర్ !'' భుజంమీద ఓదార్పుగా చెయ్యి పడింది.

వెనుదిరిగి చూశాడు.

ఎదురుగా ఓ యువకుడు!

''ఆమె గత చరిత్ర చాలా విషాదమైనది. గతంలో ఆమె ఒకతనిని ప్రేమించింది. అతనామెని మోసం చేశాడు.

షాక్‌కి తట్టుకోలేక ఆమెకి మతిచలించింది. ట్రీట్‌మెంట్ ఇప్పించినా తగ్గలేదు. గొప్పింటి పిల్లేమో... రోజూ అందంగా ముస్తాబవుతుంది. రోడ్డుమీద ఒంటరిగా కనబడిన ప్రతి యువకుడిని చూసి నవ్వుతుంది. దగ్గరగా వెళ్ళి మాట్లాడబోతే ఇలా చెంపదెబ్బ కొట్టి వెళ్ళి పోతుంది లోగడ నాకూ ఈ అనుభవం జరిగింది పాపం! పిటీకదూ!... అంటూ ఇంకా చెప్పుకు పోతున్నాడా యువకుడు.

ఆ తరువాత మోహన్‌కి ఇంకేమీ వినిపించ లేదు.

గబగబా ముందుకు అడుగులు వేశాడు.

అతని కళ్ళనుండి రెండు కన్నీటి బిందువులు జారి నేల రాలాయి. □

**అంకితం:-**

నన్ను అనుక్షణం కళ్ళలో పెట్టుకుని కాపాడుకొనే నా కన్నతల్లి జయలక్ష్మీ తాయారమ్మా గారి పాద పద్మములకు భక్తి ప్రపత్తులతో

- రచయిత

## వివిధ రూపాలు

అయిదేళ్ళ వయసులో
అక్కయ్యకు
కట్నం తీసుకోని బావ
రావాలన్న కోరిక—
పరువాల ప్రాయంలో
నచ్చిన వరునికి
ఎంత కట్నం
ఇస్తేమాత్రం ఏం?
అన్న చిరు స్వార్థం—
అబ్బాయికి తల్లయినపుడు
కట్నం కోసం పోరాటం—
నలుగురిలో తన గొప్ప
చెప్పుకోవాలన్న ఆరాటం!

—కోలపల్లి ప్రియ